THE HEART AND SOUL OF ANDHRA PRADESH
Tuesday, April 20, 2010 19: 08 hrs IST TARIFF FONT HELP ARCHIVES HOME CONTACT e-Paper



# తెలుగు సంస్కృతి వికాసానికి తోడ్పాటు

లండన్: యు.కె.లో తెలుగు భాష వికాసానికి పూర్తి సహకారం అందిస్తామని భారతీయ సాంస్కృతిక సంబంధాల మండలి అధ్యక్షులు డాక్టర్ కరణ్‌సింగ్ పేర్కొన్నారు. లండన్‌లోని భారతీయ విద్యా భవన్ స్కూలు ఆడిటోరియంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. రాష్ట్ర హిందీ అకాడమీ అధ్యక్షుడు డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ కరణ్‌సింగ్‌ను సభికులకు పరిచయం చేశారు. కరణ్‌సింగ్ మాట్లాడుతూ తెలుగు సంస్కృతి, సంప్రదాయ వికాసానికి భారత ప్రభుత్వం తరఫున సహకారం అందిస్తామన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ కల్చరల్ సెంటర్ సంచాలకులు మోనికా మెహతా ప్రసంగిస్తూ లండన్ తెలుగు సంఘం సహకరిస్తే భారత 60వ గణతంత్ర వేడుకల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ ఉత్సవాన్ని లండన్‌లో నిర్వహిస్తామన్నారు. 'తాల్' ట్రస్టీ గోవర్ధన్‌రెడ్డి డాక్టర్ కరణ్‌సింగ్‌ను జ్ఞాపికతో సత్కరించారు. 'తాల్' సభ్యులు వింజమూరి రాగసుధ, తురుమెల మాధవ, మాచెర్ల రవి, కోట మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

|| PREVIOUS||NEXT|| BACK || TOP ||

Your Favorite EENADU!
Now On your Mobile!

Print This Page

TeluguMarriages.Com
55K Profiles